GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 15-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఎస్ డబ్ల్యూ లింగోటం లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని నాంపల్లి మండల పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల స్వాముల వారి లింగోటం పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ కు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు పాల్గొన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మహనీయుల వేషధారణలో గాంధీగా టి యశ్వంత్, నెహ్రూగా మహేష్ అక్షిత్, చంద్రశేఖర్ ఆజాద్ గా కే నాని, బిఆర్ అంబేద్కర్ గా వీ చానక్య, సోల్జర్ గా నిహాల్, ఫార్మర్ గా చరణ్, డాక్టర్ గా చరిత, లాయర్ గా లాస్య, భరతమాతగా రుతిక, మిస్ లింగోటం గా ఐశ్వర్య, ఆదివాసిగా నీరజ, గోపికగా హిమశ్రీ, మ్యాంగో మణికంఠ టమాటో గా దీక్షిత, సన్నవర్ గా వరుణ్, సోది చెప్పే వారిగా అనురాధ వివిధ దేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి మల్లికార్జున్ రావు మాట్లాడుతూ వివిధ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంచ వచ్చని అన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గిరిజన పాఠశాలలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతారని ఆకాంక్షించారు భవిష్యత్తులో విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు మంచి విద్యను అందిస్తున్న ఎస్ఓ అలాగే ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ అందించిన కార్పొరేట్ దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు

## ఎస్ డబ్ల్యూ లింగోటం లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**మహనీయుల వేషాధరణలో విద్యార్థులు**

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని నాంపల్లి మండల పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల స్వాముల వారి లింగోటం పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ కు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు పాల్గొన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మహనీయుల వేషధారణలో గాంధీగా టి యశ్వంత్, నెహ్రూగా మహేష్ అక్షిత్, చంద్రశేఖర్ ఆజాద్ గా కే నాని, బిఆర్ అంబేద్కర్ గా వీ చానక్య, సోల్జర్ గా నిహాల్, ఫార్మర్ గా చరణ్, డాక్టర్ గా చరిత, లాయర్ గా లాస్య, భరతమాతగా రుతిక, మిస్ లింగోటం గా ఐశ్వర్య, ఆదివాసిగా నీరజ, గోపికగా హిమశ్రీ, మ్యాంగో మణికంఠ టమాటో గా దీక్షిత, సన్నవర్ గా వరుణ్, సోది చెప్పే వారిగా అనురాధ వివిధ దేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి మల్లికార్జున్ రావు మాట్లాడుతూ వివిధ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంచ వచ్చని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కే విజయలక్ష్మిని, ఉపాధ్యాయులు ఎం.సునీత ని, పి.జ్యోతిని, ఎండి వసీమున్నీసా ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అంజమ్మ సిఆర్ పి కేశవులు, అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరిట అరాచకం..! రెడ్డిపల్లి గ్రామానికి శాపం..!!

- అభివృద్ధి పేరుతో అతులాకుతులం అవుతున్న రెడ్డిపల్లి గ్రామం
- ఎద్దల భూములు కాపాడటానికి పేదల భూములు లాక్కుంటున్నారు
- రెడ్డిపల్లి లో ఆర్ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులను కలిసిన ఎమ్మెల్సీ కవిత
- నర్సాపూర్ లో చిల్డ్రన్ డే వేడుకలకు హాజరయిన కవిత
- చిన్నారి విద్యార్థులతో సరదాగా గడిపిన ఎమ్మెల్సీ కవిత

2లో



# నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**నిర్మాణదారులు దళారులను నమ్మి మోసపోవద్దు: టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నూతనంగా నిర్మించే భవన నిర్మాణాలకు జిహెచ్ఎంసి నుండి నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ బాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ భవనాలు, అదనపు ఫ్లోర్లు,గోదాములు,సెల్లార్లు, పెంట్ హౌస్ నిర్మాణాలను చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మరి కొంతమంది ఏకంగా జిహెచ్ఎంసి అధికారులతో తాము మాట్లాడుతామని చెప్పి నిర్మాణదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఇటీవల తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. భవన నిర్మాణాలకు అనుమతులు ఉంటే జిహెచ్ఎంసి అధికారులు నిర్మాణదారుల నుండి ఎలాంటి డబ్బులు తీసుకోరని తెలిపారు. నిర్మాణదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణదారులు నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్దాక్షిణ్యంగా కుల్చివేస్తామని స్పష్టం చేశారు. ఎవరైనా దళారులు వచ్చి మున్సిపల్ వ్యవహారాలు చూసుకుంటామని డబ్బులు వసూలు చేస్తే వెంటనే తన ఫోన్ నెంబర్ 9849907703 ఫోన్ చేసి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అధికారుల పేరు చెప్పి మోసాలకు పాల్పడే దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వలన భవిష్యత్తులో భారీ నష్టాన్ని, ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని, అక్రమాలకు పాల్పడితే నిర్మాణదారుల తోపాటు దళారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అభివృద్ధి పేరిట అరాచకం..! రెడ్డిపల్లి గ్రామానికి శాపం..!!

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: ఒక గ్రామం అభివృద్ధి అవుతుందంటే ఆ గ్రామంలో అందరు సంతోషంగా ఉంటారు. కానీ అభివృద్ధి అవుతుంటే గ్రామస్తులంతా అతులాకుతులం అవుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆ గ్రామాన్ని శుక్రవారందసందర్శించారు. ముందుగా మెదక్ జిల్లా నర్సాపూర్ లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చిల్డ్రన్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కవితకి పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. చిన్నారి విద్యార్థులతో కవిత చాల సరదాగా గడిపారు. విద్యార్థులతో కలిసి చిల్డ్రెన్ డే రోజు సందర్భంగా కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. పిల్లలకు చాక్లెట్లు పంచి వారితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కవిత మాట్లాడారు. విద్యార్థులు ముఖ్యంగా బాలికలు బాగా చదువుకోవాలని సూచించారు. తర్వాత నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కాళేశ్వరం కాలువలో, త్రిబుల్ ఆర్ రోడ్ లో, రైల్వే లైన్లో, అలాగే హై టెన్షన్ లైన్లో భూములు కోల్పోయిన రైతులతో ఆమె ముఖాముఖి గా మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు కవితతో వారు తమ సమస్యలను విన్నవించుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మా గ్రామంలో ఒక రైతు మూడు నుంచి ఐదు ఎకరాల వరకు కోట్లు విలువ చేసే భూములు కోల్పోయామని ఆవేదనతో కవిత తెలిపారు. అనంతరం కవిత మల్లన్న సాగర్ లో భూములు కోల్పోయిన



రైతులతో మాట్లాడుతూ.. మీ సమస్యలు మూడు రకాల సమస్యలు తనకు అర్థమయ్యాయని అన్నారు. త్రిబుల్ ఆర్ లో ముందు చేసిన సర్వేలు మార్చి పెద్దల భూములను కాపాడడం కోసం చిన్న, సన్నకారు రైతుల భూములను ప్రభుత్వం గుంజుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నర్సాపూర్ మండలంలోని చాలా గ్రామాల్లో కొంతమంది ఇల్లు కూడా త్రిబుల్ ఆర్ లో పోతున్నాయని తెలుస్తుందని అన్నారు. హై టెన్షన్ లైన్లు, రైల్వే లైన్ కూడా ఇదే గ్రామాల గుండా పోతున్నాయని తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. నిర్వాసితులకు సరైన ధరలు కట్టియకుండా, తూతూ మంత్రంగా ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని దీన్ని రైతులందరూ వ్యతిరేకిస్తున్నారని ఈ విషయం తన దృష్టికి వచ్చింది కనుక ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తమ సమస్యలకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. అవసరమైతే రైతులు హైదరాబాద్ కి రావాలని సూచించారు కవిత.







# కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి రిమాండ్ ఖైదీ పరార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి రిమాండ్ లో ఉన్న ఖైదీ పరారైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఓ కేసులో విచారణ నిమిత్తం అనంతపురం జిల్లా జైలులో రిమాండ్ లో ఉన్న కర్నూలు ప్రాంతానికి చెందిన నాగిరెడ్డి అనే ఖైదీ ని రెండు రోజుల క్రితం కల్వకుర్తి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్తానని చెప్పి బాత్రూంలోకి వెళ్లి పోలీస్ స్టేషన్ బాత్రూం కిటికీలోనుంచి పరారైనట్లు సమాచారం. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న పోలీసులు పై అధికారులకు సమాచారం అందించి కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో ఎంత గాలించిన దొరకలేదు. మూడు టీములు నాగిరెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. కల్వకుర్తిలో గతంలో జరిగిన దొంగతనం కేసులో నాగిరెడ్డి అని కల్వకుర్తికి తరలించారు. నాగిరెడ్డి పై సుమారు 40 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు.



**- చేవెళ్ల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చిన కార్యకర్తలు.**

**శంకర్ పల్లి నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25000 వేల మెజారిటీతో ఘన విజయం సాధించినందుకు శంకర్ పల్లి చౌరస్తా లో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సీనియర్ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేశారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్పల్లి మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మెహన్, సీనియర్ నాయకులు సాత ప్రవీణ్ కుమార్, ఏనుగు రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ప్రశాంత్, సర్తాజ్, నాయకులు రాజేష్ గౌడ్,రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ మరియు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** అందరూ అనుభవించే బాల్యం... భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని అన్నారు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు. స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు నవంబర్ 14, జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం, శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారని, అలాగే మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు.

# ప్రధానమంత్రిగా నెహ్రూ సేవలు మరువలేనివి

- రాజీవ్ స్మారక భవనంలో నెహ్రూ జయంతి వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్

**చౌటుప్పల్. నవంబర్14. క్రైమ్ మిర్రర్:** భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ మొదటి మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సేవలు మరువలేనివని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసి పంచవర్ష ప్రణాళికలను తీసుకువచ్చి దేశాభివృద్ధిలో కీలకపాత్ర నెహ్రూ వహించారని తెలిపారు. శాంతియుత పాలనను అందించడంలో నెహ్రూ ముందు ఉంటారని, నేటి యువతకు ఆయన ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక



ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఖయ్యూం, రాజేష్ మారక అడ్వైజర్ నల్ల నరసింహ, ఓ బి సి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, షాది ఖానా మాజీ చైర్మన్ ఎండి ఎజాజ్, ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్పాషా, బోయ యాదయ్య, దట్టికలింగస్వామి, బుచ్చి రాములు పాల్గొన్నారు.

# నేటి బాలల చేతుల్లోనే రేపటి భవిష్యత్తు



విద్యార్థులకు అన్నదానం చేసిన గాదే రాజు నాగమణి దంపతులు

**చౌటుప్పల్. నవంబర్ 14. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా 8 వ బూత్ బిజెపి ఇన్చార్జ్ గాదె రాజు నాగమణి దంపతులు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, నేటి బాలల చేతిలోనే రేపటి భవిష్యత్తు ఉందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరాలని విద్యార్థులకు తెలిపారు .తన పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నానని తెలిపారు.తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలిపారు.అదేవిధంగా చిన్న కొండూరు గ్రామ ప్రజలకు,విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. రేపటి భవిష్యత్తు విద్యార్థులతోనే ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి గాదేరాజు నాగమణి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ... బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేయాలని కోరగానే స్పందించిన గాదె రాజు నాగమణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణాలను వెంటనే చేపట్టాలి

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్

**చౌటుప్పల్.నవంబర్ 14. క్రైమ్ మిర్రర్:** చిన్న కొండూరు రోడ్డు నుండి తూర్పు గూడెం వెళ్లే తారు రోడ్డును నిర్మాణంను చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ తెలిపారు.శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ కుటుంబాల సర్వేలో భాగంగా చిన్న కొండూరు గ్రామంలో అనేక కుటుంబాలను కలిసి సమస్యలను తెలుసుకొని గ్రామంలో ఉన్న సమస్యలపై పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు .ఇందులో భాగంగా చిన్న కొండూరు గ్రామం నుండి తూర్పు గూడెం వెళ్లే తారు రోడ్డు కొన్ని సంవత్సరాల క్రితం నుండి కంకర తేలి గుంతలు గుంతలుగా మారి ఆ రోడ్డు నుండి అనేక వాహనాలు ప్రతిరోజు వస్తూ పోవడం వల్ల వాహనదారులు పడి ప్రాణహాని జరుగుతుందని అన్నారు. ఆ రోడ్డు నుండి జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లే పెద్ద రోడ్డుగా ఉండటం వల్ల రోడ్డు బాగోలేక అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తారు రోడ్డు నిర్మాణం





చేపట్టాలని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చిన్న కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్, మండల నాయకులు చెరుకు లక్ష్మమ్మ, రామచంద్రం ,చెరుకు రమేష్, ఎస్ కే ఇబ్రహీం, మాంద్రకోటయ్య, చీమ కల్లా శివ, మాంద్ర పద్మ ,ఎలక రాజు భాగ్యమ్మ, మాంద్ర యాదమ్మ, గండని బిక్షపతి, చెక్క యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చౌటుప్పల్.నవంబర్ 14.క్రైమ్ మిర్రర్:** ప్రమాదవశాత్తు బాత్రూంలో కాలుజారి కిందపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... చౌటుప్పల్ మండలం, ధర్మోజీ గూడెం గ్రామానికి చెందిన బద్రి పోచయ్య (45) ఈనెల 13 గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బాత్రూంకి వెళ్లి అక్కడ కళ్ళు తిరిగి కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ కు తరలించగా బద్రిపోచయ్య అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు తెలిపారు. మృతుడు బద్రి పోచయ్య అన్నయ్య బద్రి బుచ్చయ్య పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కృష్ణ మాల్ తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- హైదరాబాద్ డిసిఓ, కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకట్రావు

**చౌటుప్పల్.నవంబర్ 14. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హైదరాబాద్ డి సి ఓ, మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకటరావు తెలిపారు. హైదరాబాద్ జిల్లా శామీర్ పేట బాలుర పాఠశాలలో ఈనెల 6,8,13 వ తేదీలలో జరిగిన అండర్ -14,అండర్ -17 హైదరాబాద్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025-26 క్రీడా పోటీలలో మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించినట్లు హైదరాబాద్ డిసిఓ, మలక్పేట కార్వాన్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె వెంకటరావు తెలిపారు. అండర్ -14 క్రీడ విభాగంలో కబడ్డీ లో ద్వితీయ స్థానం రవితేజ టీం, 100 మీటర్ల పరుగు పందెంలో ఉమేష్, షాట్ పుట్ ప్రథమ,ద్వితీయ స్థానాల్లో అరవింద్, ప్రకాష్,చెస్ క్రీడలో చరణ్ ద్వితీయ స్థానం లు సాధించగా, అలాగే అండర్ -17 విభాగంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీలో ద్వితీయ స్థానం, ఖో ఖో లో మొదటి స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, తృతీయ స్థానాలు, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, 1500 మీటర్ల పరువు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, డిస్కస్ త్రో లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, షాట్ పుట్ లో ద్వితీయ, తృతీయ స్థానాలు, హై జంప్ లో ప్రథమ స్థానం సంపాదించి తమ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించినట్లు ప్రిన్సిపల్ కే వెంకట్రావు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను , క్రీడ ఉపాధ్యాయులు ఎం సతీష్, పి హేమంతలను అభినందించారు.





# చెక్కులు అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని రత్తిపల్లి గ్రామానికి చెందిన జిట్టగోని రాములు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొంది , సిఎం సహాయనిధికి అప్లై చేసుకోగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్స్ తో మంజూరైన 26 వేల రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ లబ్ధిదారులకు గ్రామస్తులతో కలిసి అందజేశారు..ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

# ప్రజాస్వామ్యం లో ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపే వున్నారని మరోసారి నిరూపించారు

- ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

**రామడుగు, నవంబర్ 14(క్రైమ్ మిర్రర్):** ఎన్నిక ఏదైనా గెలుపు మాత్రం కాంగ్రెస్ దే అన్నట్టు ప్రతిపక్షాలకు దీటుగా రేవంత్ రెడ్డి నాయకత్వం బలమైన నాయకత్వం గా మరోసారి రుజువు చేస్తూ నేడు జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై 24,658 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించి విజయ ఢంకా మోగించిన సందర్భంగా రామడుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆద్వర్యం లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన చొప్పదండి శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి , మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచులు కోల రమేశ్, చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరశురాం , పంజాల శ్రీనివాస్, తడగొండ హనుమంతు , తడగొండ నర్సింగ్ బాబు,శీను ,ఆసిఫ్, లక్ష్మణ్ ,అజయ్ ,మధు, స్వామి ,వేణు ,మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, జిల్లా నాయకులు ,మండల నాయకులు ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు





**చౌటుప్పల్. నవంబర్ 14. క్రైమ్ మిర్రర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లు ముఖ్య అతిథులుగా విజయోత్సవ సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఇది ప్రతిపక్షాలకు చెంప పెట్టని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు మద్దతు ధర, నిరుద్యోగ యువతకు 60 వేలు ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు. ఇదేవిధంగా రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ ,బాబా షరీఫ్, బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్,సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, షాదిఖాన చైర్మన్ ఎండి కరీం,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, నాయకులు ఆవుల యేసు యాదవ్, పాక చిరంజీవి యాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్,రాచకొండ భార్గవ్, బొంగు జంగయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్ ,ఎండీ గౌస్ ఖాన్, చెరుకు లింగుస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,అశ్విన్ గౌడ్, చెంచాల శ్రీనివాస్,అర్ధ వెంకటరెడ్డి, మలిగే మల్లేష్, కంచరకుంట్ల రాంరెడ్డి, పస్తాం గంగారాములు, బండమీది వెంకటేశం, మారగోని శేఖర్, బండమీద ఎల్లయ్య, మీసాల శ్రీకాంత్, నల్ల నరసింహ, బొమ్మిని సాయిరాం, మాదని గోపాల్, గోపనబోయిన మహేష్ ,బొంగు శ్రీను, వెంకటేష్,తొర్పునురి రవి గౌడ్, ఎస్.కె చాంద్ పాషా, వర్కల రాము, దొనకొండ కృష్ణ, పబ్బతి వెంకటేశం, ఎజాష్ పాషా,ఆవుల రాజు ,ఆవుల గణేష్,కానుగు శేఖర్,యాదవ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఒంటెల రవి, యాదవ్,మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదన విరమించుకోవాలి

- స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, నవంబర్ 14(క్రైమ్ మిర్రర్):** అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని ప్రధానంగా దళిత వాడలో దళిత పిల్లలు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రీ - స్కూల్ విద్య అందించడానికి అందరికీ అందుబాటులో వారి మధ్యన ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని వివిధ కారణాలు, కుంటి సాకులు చెప్పి మార్చాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దళితులు విద్యపరంగా, వైద్యపరంగా, ఉపాధిపరంగా, హార్దికపరంగా వెనుకబాటు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితుల స్థితిగతులలో మార్పు రాలేదని పాలకులు మారిన దళితుల జీవితాల్లో మాత్రం రాలేదని నేటికీ అనేక రంగాలలో వెనకబాటుకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనాజిపురం గ్రామంలో దళితవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రం దళిత ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అలాంటి కేంద్రాన్ని మార్చొద్దని సూచించారు. అంగన్వాడి కేంద్రము 2010 సంవత్సరంలోనే నిర్మాణం చేసినారని అక్కడక్కడ బిల్డింగ్ సంబంధించిన స్లాబు పెచ్చులు ఊడుతున్నాయని వాటికి తక్షణము నిధులు కేటాయించి మరమతులు చేపడితే ఎలాంటి ఇబ్బంది ఉండదని అందుకు జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు స్పందించి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. మరమ్మతులు చేపట్టకుండా అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని చూస్తే కాలనీ ప్రజలతో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, సభ్యులు, గ్రామ ప్రజలు బొల్లెపల్లి స్వామి, బొల్లెపల్లి క్రాంతి, బరిగల నవీన్, బొల్లెపల్లి అంజయ్య, వెంకటస్వామి, బొల్లెపల్లి పద్మ, శారద, బుచ్చమ్మ మొగిలిపాక స్వరూప, చేగూరి అండాలు తదితరులు పాల్గొన్నారు.



# బచ్పన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన విద్యార్థులు**

**చౌటుప్పల్.నవంబర్ 14. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బచ్పన్ విద్యార్థులు శుక్రవారం భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హిమబిందు రెడ్డి, కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి లు ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేసి తోటి విద్యార్థులతో తమ బోధన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హిమబిందు రెడ్డి , కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి లు మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన



మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులనువారు అభినందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో చిన్నారి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బాలల దినోత్సవం సందర్భంగా వలిగొండ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లోతుకుంట నందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దుర్గా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష హాజరయ్యారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి,ఘనంగావేడుకలు నిర్వహించారు. అనంతరం జడ్జీ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో,ఆటలు,పాటలులో ముందుంటు అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థుల చేత కవిత్వాలు, పాటలు,తదితర అంశాలపై చర్చిస్తూ, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్,కానుగంటి శ్రీశైలం,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఎంజేపీటీ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...**

**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయమైనది...**

**ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్**

**చౌటుప్పల్.నవంబర్ 14. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో విద్యార్థులు భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు స్వయంపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేసి తోటి విద్యార్థులతో తమ బోధన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





# బీహార్ ఎన్నికల్లో ఎన్ డి ఎ గెలుపు తో నాంపల్లి లో విజయోత్సవ సంబరాలు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** బీహార్ ఎన్నికల ఫలితాలలో భాగంగా ఎన్ డి ఎ ప్రభుత్వం భారీ విజయం సాధించినందుకు గాను నాంపల్లి మండలం అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకే బీహార్ ప్రజలు ఎన్ డి ఎ కి పట్టాం కట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరు మామిళ్ల గిరిబాబు, బి జె వై ఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, కామిశెట్టి శ్రీనివాస్, నాంపల్లి శంకర్, కర్నాటి సాంబశివ, పొలగోని నాగరాజు, సుంకరి శంకర్ గౌడ్, నాంపల్లి శివ, ధరమ్ సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజీగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో

**బాలదినోత్సవ వేడుకలు**

**చౌటుప్పల్.నవంబర్ 14. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం, లింగోజీగూడెం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో శు క్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలదినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. భారత మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూజీ పిల్లలపై చూపిన ప్రేమ, ఆప్యాయత ను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి పాటలు, నృత్యాలు, కవితా పఠనం, ప్రసంగాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఆనందభరితం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. నెహ్రు చిత్రపటాన్ని 10 వ తరగతి విద్యార్థులు వైష్ణవి,ధరణి లు వారి చేతుల మీదుగా చిత్రించగా వారిని అభినందిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, అరుణ, పురుషోత్తచారి, విజయలక్ష్మి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్, మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇన్ఫోస్ఫియ్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమం

- మాదకద్రవ్యాల ముప్పుపై విద్యార్థుల్లో జాగృతి: నార్కోటిక్స్ బ్యూరో అవగాహన శిబిరం
- డ్రగ్ ప్రమాదాలపై చైతన్యం: నిపుణుల సూచనలతో ప్రత్యేక కార్యక్రమం
- సోషల్ మీడియా ద్వారా పెరుగుతున్న డ్రగ్ ముప్పుపై హెచ్చరిక



**శంకర్ పల్లి నవంబర్ 14:** ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు చెందిన ఆంటి–నార్కోటిక్ సెల్ 'నిరామయ తరంగ' మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ద్వారా విస్తరిస్తున్న మాదకద్రవ్య ముప్పు, బాధ్యతాయుత నిర్ణయాల మీద అవగాహన పెంపునకు ఈ కార్యక్రమం దోహదపడింది. కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ టి. కోటిరెడ్డి, టిజీఎనేబీ స్పెషల్ ఎస్పీ పి. సీతారాం, మాజీ డిజిపి టి. పి. దాస్, రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి, టిజీఎనేబీ సీనియర్ అధికారి స్టినికస్ రావు తదితరులు హాజరయ్యారు. వందేమాతరం తో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాగత ప్రసంగంలో నోడల్ ఆఫీసర్ వి. మధుసూదనరావు 'నిరామయ తరంగ' లక్ష్యాలను వివరించారు. విద్యాసంస్థలు డ్రగ్ నివారణలో ముందుండాలని వైస్ ఛాన్సలర్ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. యువతలో అవగాహన, క్రమశిక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన అతిథి ఎస్పీ సీతారాం మాదకద్రవ్య నెట్వర్కుల పని తీరు, యువతపై వాటి ప్రభావాలను వివరించారు. చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. మాజీ డిజిపి టి. పి. దాస్ నిజ జీవిత సంఘటనలను పంచుకున్నారు. భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈగిల్ ఫోర్స్ నిర్వహించిన ఇంటరాక్టివ్ యాక్టివిటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యం, జట్టు భావంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్లబ్ ఐనా సభ్యులు వినీతా, కీర్తి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు హర్షిత్, శ్రేయ గుప్తా కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి అందరికీ ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## రాంపూర్ అంగన్వాడి కేంద్రంలో జాతీయ బాలల దినోత్సవం



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఇందిరా, రాజమణి, అంగన్వాడి చిన్నారులు,అంగన్వాడి ఆయమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఒకటో అంగన్వాడి సెంటర్ లో పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి మేడం లాల్ బీ. ఏఎన్ఎం. ఆశాలు వసంత. ఉమా. అంగన్వాడి అయ్యా పిల్లలు పాల్గొన్నారు.



## లార్డ్స్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్, బాలల దినోత్సవ వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ లోని లార్డ్స్ పాఠశాలలో పండిట్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలతో పాటు స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి. పాఠశాల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని విజేతలకు పతకాలు, మరియు అభినందన పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సంద్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి సరియైన శిక్షణ ఇస్తున్నామన్నారు. వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి వారి పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించడంలో లార్డ్స్ స్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా బాలల దినోత్సవం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ అంగన్వాడి కేంద్రంలో మాజీ దివంగత ప్రధాని నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం ఘనంగాసంబరాలు జరుపుకున్నారు జరుపుకున్నారు. వెంకటేశ్వర్ల గుడి, ఇందిరానగర్ 1, 2 కల్వకుర్తి 3 అంగన్వాడీలకు చెందిన టీచర్లు సూపర్వైజర్ వనజ, అనిత, సునీతా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు



## గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ లో పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ వేషాధారణలో అందించారు అనంతరం జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గుర్తు చేసుకుంటూ ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని అభం శుభం తెలియని ఆ పసి మనసులు ఉన్న పిల్లలు అంటే భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ఇష్టపడే వారిని, అందుచేత ఆయన పుట్టిన రోజునే ఏటా బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశాడని, భారతదేశాన్ని గణతంత్ర రాజ్యాంగ రచనలు నెహ్రూ కీలక పాత్ర పోషించాడు అని అన్నారు. అంతేకాకుండా భారత మొదటి ప్రధానిగా భారతదేశ వివిధ రంగాలలో అభివృద్ధి చేశాడని, అందుకే ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు, రాము, రమేష్, లింగయ్య, ఫరీద్, శేఖర్, సురేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల మెజార్టీతో సమీప టిఆర్ఎస్ అభ్యర్థిపై ఘనవిజయం,సాధించడంతో వలిగొండ మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్ బద్ధం సంజీవరెడ్డి కాసుల వెంకన్న ఉలిపె మల్లేశం ఈతాపరాములు,కొండూరు భాస్కర్ చెరుకు శివయ్య గౌడ్,ఎమ్మే మల్లేశం బుగ్గ ఉదయ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేస్తున్న మంచి పనులతోనే ఈ విజయం : పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడంతో మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ లోని తన నివాసంలో స్వీట్లు పంచుకుని సంబరాలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ గెలుపులో భాగస్వామ్య పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు అలాగే ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల్లో ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి పంపి అయోమాయానికి గురిచేసిన జూబ్లీహిల్స్ ప్రజలు స్పష్టమైన నిర్ణయాన్ని ఓటు రూపంలో చూపించారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,




పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు తుళ్ల సునీత గౌడ్, నయన చారి, గిరి ముదిరాజ్, రాకేష్, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామ పంచాయతీనీ తనిఖీ చేసిన పిట్లం ఎంపీవో సాయన్న

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామ పంచాయతీ రికార్డులను మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పిట్లం మండల ఎంపీవో,గ్రామ స్పెషల్ ఆఫీసర్ సాయన్న శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని,గ్రామంలోని మురికి కాలువలను ఏప్పటి కప్పుడు శుభ్రం చేయించాలని,మంచినీటి ట్యాంకులను నెలలో మూడు సార్లు గ్రామ పంచాయతీ సిబ్బందిచే క్లీనింగ్ చేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కరోబర్ కృష్ణ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి రిమాండ్ ఖైదీ పరార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి రిమాండ్ లో ఉన్న ఖైదీ పరారైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఓ కేసులో విచారణ నిమిత్తం అనంతపురం జిల్లా జైలులో రిమాండ్ లో ఉన్న కర్నూలు ప్రాంతానికి చెందిన నాగిరెడ్డి అనే ఖైదీ ని రెండు రోజుల క్రితం కల్వకుర్తి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లానని చెప్పి బాత్రూంలోకి వెళ్లి పోలీస్ స్టేషన్ బాత్రూం కిటికీలోనుంచి పరారైనట్లు సమాచారం. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న పోలీసులు పై అధికారులకు సమాచారం అందించి కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో ఎంత గాలించిన దొరకలేదు. మూడు టీములు నాగిరెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. కల్వకుర్తిలో గతంలో జరిగిన దొంగతనం కేసులో నాగిరెడ్డి అని కల్వకుర్తికి తరలించారు. నాగిరెడ్డి పై సుమారు 40 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.






## నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు.

- చేవెళ్ల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చిన కార్యకర్తలు.



**శంకర్ పల్లి నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25000 వేల మెజారిటీతో ఘన విజయం సాధించినందుకు శంకర్ పల్లి చౌరస్తా లో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సీనియర్ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేశారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్పల్లి మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మోహన్, సీనియర్ నాయకులు సాత ప్రవీణ్ కుమార్, ఏనుగు రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ప్రశాంత్, సర్తాజ్, నాయకులు రాజేష్ గౌడ్,రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ మరియు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బియ్యం అందజేసిన

- మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్
- పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంబావితండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన క్రీస్తు శేషులు కరంటోతు రాజు అనారోగ్యంతో చనిపోయాడు. తల్లి కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. వారి కుమార్తె కరంటోతు రాజి- సందీప్ కుమార్ దంపతుల వివాహానికి క్వింటాల్ బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ ,శోభ దంపతులు,పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్,పానుగోతు ఆకాష్ రాజ్. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్, నునావ త్ ఘాన్సి రామ్ , కమలమ్మ, రాజు, పవన్ తేజ, చరణ్ ,కేసి, ఉప్పల ఆంజనేయులు, లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మార్వో, కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం స్థానిక తాసిల్దార్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ సందర్శించారు. గత రెండు రోజుల క్రితం ఆ పాఠశాలలో ఒక ఉపాధ్యాయు విద్యార్థులను చితకబాదిన విషయం విధితమే. ఈ మేరకు పాఠశాలకు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. వారి నుంచి మరిన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా హాస్టల్ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామరాజు, గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, నాని యాదవ్, దున్న భాస్కర్, అనిల్, భరత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

